**“సైబర్ నేరాల నివారణకు అవగాహనే ప్రధాన ఆయుధం”**

2




# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం । 12 । సెప్టెంబర్ । 2025 । పేజీలు 4


# అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

2

జిల్లా ఇన్ చార్జి మంత్రి సీతక్క





# నీటి విడుదల

## గేటు ఎత్తి.. 5,497 క్యూసెక్కుల విడుదల

నిజాంసాగర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 11.. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వరప్రదాయని అయిన నిజాంసాగర్ ప్రాజెక్టుకు వరద కొనసాగుతుంది. గురువారం ప్రాజెక్టు ఎగువ భాగాల నుండి 7,441 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నట్లు ప్రాజెక్టు ఏఈఈ లు సాకేత్, అక్షయ్ తెలిపారు. దీంతో ప్రాజెక్టు 1 గేట్లను ఎత్తి 5,497 క్యూసెక్కుల నీటిని మంజీరా నదిలోకి విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405 అడుగుల 17.802 టిఎంసిలు కాగా, ప్రస్తుతం ప్రాజెక్టులో 1405 అడుగుల 17.802 టీఎంసీలతో నిండుకుండలా తలపిస్తుంది. నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పశుకాపరిలో నది ప్రవాహం వైపు వెళ్ళరాదని అధికారులు హెచ్చరించారు.



## మురికి కుంట లో బంజారా భవన్!

**-ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ విద్యార్థినులకు ఇబ్బందులు!**

**- డెంగ్యూ, టైఫాయిడ్ సోకే ప్రమాదం!**

బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి). కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో బంజారా భవన్ లో కొనసాగుతున్న ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ ముందు మురికి కుంట ఈ కుంటలో దోమలు, పందులు తిరగడంతో విద్యార్థినులకు మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ వచ్చే ఆవకాశం లేకపోలేదు అక్కడి పరిసరాలు దుర్వాసన వెదజల్లదముతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. దీని పై మున్సిపాలిటీ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థినుల తదితరులు కోరుతున్నారు.



## పలు కాలనీల్లు రోడ్లు అధ్వానం

బాన్సువాడ టౌన్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 11. గురువారం బీఆర్ఎస్ పార్టీ బాన్సువాడ పట్టణంలో పాత అంగడి బజార్ ఇస్లాంపురా కాలనీ, గౌలిగూడ కుమ్మరిగల్లి, పాత బాన్సువాడ కాలనీ లలో వెళ్లే రోడ్డు వర్షపు నీళ్లు పడగానే రోడ్డు గుంతలు పడి బురద మయంగా మారి కళాశాల విద్యార్థులు,వృద్ధులు, మహిళలు, ద్విచక్ర వాహన దారులకు గుంతలు ప్రమాద కరంగామాన వాహనాలు చెడి పోవడం జరుగుతుంది. కాలనీ వాసులు మున్సిపల్ ప్రాపర్టీ టాక్స్ లు, నల్ల టాక్స్ అన్ని కట్టిన రోడ్డు, డ్రైనేజ్ వేయకపోవడం వలన కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. మున్సిపాలిటీ అధికారులు తక్షణమే స్పందించి సీసీ రోడ్డు, డ్రైనేజ్ సరిచేయాలని కోరుతున్నారు.. తక్షణమే స్పందించి మున్సిపాలిటీ అధికారులకు సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మించాలని ఆదేశాలు ఇవ్వాలని కోరుతు సబ్ కలెక్టర్ మున్సిపల్ కమీషనర్ కార్యాలయము లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమములో కామారెడ్డి జిల్లా మాజి రైతు బంధు సమన్వయ సమితి అద్యక్షులు డాక్టర్ అంజిరెడ్డి , సాయిబాబా ,బోడ రాంచందర్, రమేష్ యాదవ్,ఇషాక్,చాకలి సాయిలు,నాగనాథ్ ఉబేద్, అఫ్జల్, లతీఫ్, మొకీమ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జూనియర్ కాలేజీలో రాధాకృష్ణ జయంతి వేడుకలు

బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి). బీర్కూర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని కళాశాలలోని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం పాల్గొన్నారు షేక్ ఆయన మాట్లాడుతూ లెక్చరర్స్ గా బోధించిన విద్యార్థులను అభినందిస్తూ ప్రపంచంలో అన్నిటికంటే ముఖ్యమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని పిల్లలందరూ మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు ప్రిన్సిపల్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వృత్తుల వారిని తయారు చేసే వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని కొనియాడుతూ ,లెక్చరర్స్ బోధించే లెక్చరర్స్ లెక్చరర్స్ గానే ఉంటారని కానీ విద్యార్థులు వారి పాఠాలను విని లెక్చరర్స్ వృత్తి కంటే పెద్ద స్థాయి వృత్తిలను అధిరోహించాలని పిల్లలకు సూచించారు ఈ కార్యక్రమంలో యాద గౌడ్ సత్తన్న , రంజిత్ , దేవి సింగ్ సర్ నారా గౌడ్ ,సౌమ్య సతీష్, సుభాష్ , బాలకిషన్ రాకేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క**



బీబీపేట్,సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి): ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క అన్నారు.గురువారం బీబీపేట మండల కేంద్రంలోనీ పెద్దమ్మతల్లి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మండల కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత సమావేశంలో సీతక్క పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని,సెప్టెంబర్ 15 న జరిగే బీసీల 42 శాతం డిక్లరేషన్ కొరకు జరిగే సభకు భారీగా హాజరుకావాలని కార్యకర్తలకు సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు ఒక్కొకటి చొప్పున అమలు చేస్తున్నామని, ప్రభుత్వం చేసే అభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తదని సూచించారు.రైతులకు 9 వేల కోట్ల రైతు భరోసా ఇచ్చామని,ప్రభుత్వం ఏర్పడ్డాక 70 వేల ఉద్యోగాలు మరియు 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని,ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్, రాష్ట్రంలోని ప్రతి ఆడపడుచుకు ఫ్రీబస్, ప్రతి నిరుపేదకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేసి ఆకలి బాధ తీరుస్తున్నామని తెలిపారు. అనంతరం బీబీపేట నుండి కామారెడ్డి వెళ్లే దారిలో గత భారీ వర్షాలకు దెబ్బతిన్న వంతెనను పరిశీలించి తక్షణ పరిష్కారం కోసం 22 లక్షల మంజూరు చేయగా 10 లక్షల పని అయిందని తెలిపారు. ఈ వంతెన శాశ్వత పరిష్కారం కోసం 6 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు అలాగే బిబిపేట పెద్ద చెరువు కట్ట బుంగ పడినందుకు తాత్కాలిక మరమ్మత్తు పనులను పరిశీలించారు. శాశ్వతంగా పనుల మరమ్మత్తు కోసం అదనంగా 50 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని ప్రజలకి ఎలాంటి ఇబ్బంది పనులు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ,జిల్లా కాంగ్రెస్ నాయకులు బీబీపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుతారి రమేష్, పుర ప్రముఖులు మండల కాంగ్రెస్ కార్యకర్తలు తదిరతరులు పాల్గొన్నారు.

# "సైబర్ నేరాల నివారణకు అవగాహనే ప్రధాన ఆయుధం"



కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 11. (ప్రజాజ్యోతి). కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ క్రైమ్ నియంత్రణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిధిలో విధులు నిర్వహిస్తున్న సైబర్ వారియర్స్ అందరికీ ఈ కార్యక్రమంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, హైదరాబాద్ వారు అందించిన టీ-షర్టులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం.రాజేశ్ చంద్ర, మాట్లాడుతూ

నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా విస్తరిస్తున్నాయి. ప్రతి పోలీస్ సిబ్బంది ఈ రంగంలో పూర్తి అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరం. సైబర్ నేరాలను అరికట్టేందుకు సాంకేతిక పరిజ్ఞానం నిరంతరం అభివృద్ధి చేసుకోవాలి. పతి కేసును సీరియస్‌గా తీసుకుని బాధితులకు త్వరితగతిన న్యాయం జరగేలా చర్యలు తీసుకోవాలి ప్రతి పోలీస్ స్టేషన్‌లో సైబర్ నేరాలపై నిపుణుల బృందం ప్రజలకు మార్గదర్శనం చేయాలి. ప్రజలకు తరచుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. 1930 నంబర్ లేదా %షషష.ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.ఊఅ% ద్వారా వెంటనే ఫిర్యాదు చేయాలనే విషయాన్ని ప్రతి ఒక్కరికీ తెలియజేయాలి. సైబర్ నేరాల్లో గోల్డెన్ అవర్ ఎంతో కీలకం. మోసానికి గురైన వెంటనే సమాచారం ఇస్తే, డబ్బు తిరిగి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. తెలియని వ్యక్తులకు ఓటిపిలు చెప్పవద్దు, తెలియని లింకులు లేదా అప్లికేషన్లు మొబైల్‌లో వినియోగించవద్దు, సోషల్ మీడియా ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

ఇట్టి కార్యక్రమంలో, ఎల్లారెడ్డి డిఎస్పి యస్ శ్రీనివాస్ రావు, సైబర్ క్రైమ్ జిల్లా నోడల్ ఆఫీసర్ టి. శ్రీధర్ మరియు సైబర్ వారియర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

**ఏఎంసీ చైర్మన్ మనోజ్ కుమార్**



నిజాంసాగర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 11. నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్, మాగి గ్రామాలలో గురువారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. పిట్లం ఏఎంసీ చైర్మన్ మనోజ్ కుమార్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదోడి కొత్త ఇంటి కలను నెరవేర్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఈ సందర్భంగా అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురువుల సేవలు ఎనలేనవి

**జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి**



రామారెడ్డి సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి). విద్యార్థులకు పరీక్ష అట్టలు అందజేత మండల ఉత్తమ గురువులకు సన్మానం సమాజ సేవలో గురువుల కృషి వెలకట్టలేనిదని, మెరుగైన సమాజం కోసం గురువులు పాత్ర గొప్పదని జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మద్దికుంట గ్రామంలో 10వ తరగతి విద్యార్థులకు సంబంధించిన పరీక్ష ప్యాడ్ లు,అందజేశారు. అనంతరం మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన జిల్లా పరిషత్ పాఠశాలప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయురాలు రమ దేవి, మండల పరిషత్ పాఠశాలప్రధానోపాధ్యాయులు రాజన్న లను శాలువాలతో సన్మానించారు.మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గురువుల సూచనల మేరకు విద్యార్థులు కష్టపడి చదవాలని,క్రమ శిక్షణతో మంచి జ్ఞానాన్ని పొంది ఉన్నత స్థానంలో స్థిరపడి సమాజ సేవలో తమ వంతు పాత్రను పోషించాలనిసూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రగోతం రెడ్డి, దుంపల బాలరాజు, గజ్జల బాలరాజు, రేకులపల్లి కిష్టారెడ్డి, దుంపల శ్రీకాంత్, దుంపల ప్రేమ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ గర్జనను విజయవంతం చేయాలి

రామారెడ్డి సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 15వ తేదీన జరగనున్న బీసీ గర్జన విజయవంతం కావడానికి, మాచారెడ్డి మండల కేంద్రంలో రేపు జరిగే సన్నద్ధ సమావేశానికి రాష్ట్ర మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ విచ్చేసి, దిశా నిర్దేశం చేయనున్నందున, కామారెడ్డి నియోజకవర్గ రామారెడ్డి మండలం గ్రామాల ప్రజలు నేడు ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు తరలిరావాలని కోరారు.



## యూరియా కోసం బరులు

నిజాంసాగర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 11. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా యూరియా కొరతలతో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని అచ్చంపేట్, మల్లూరు సొసైటీ పరిధిలో వడ్డేపల్లి, నర్సింగ్ రావు పల్లి గోదాములకు యూరియా వస్తుందన్న సమాచారంతో గోదాముల వద్దకు రైతులు భారీగా తరలి వచ్చి పడిగాపులు కాస్తున్నారు. కాగా యూరియా పంటకు సరిపడినంత రాకపోవడంతో రైతన్నలు ఆందోళన చేశారు. మండల వ్యవసాయ అధికారి అమర్ ప్రసాద్ పర్యవేక్షణలో యూరియా పంపిణీ చేశారు. పంటలకు యూరియా చల్లకపోవడంతో పంటలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పంటకు సరిపడా యూరియాను అందించాలని రైతులు కోరారు




## వరద బాధితులకు రామక్రిష్ణ మఠం ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్11(ప్రజాజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని వివిధ గ్రామాల్లో వరద ముంపుకు గురైన బాధిత కుటుంబాలకు గురువారం రామక్రిష్ణ మఠం హైదరాబాద్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో నిత్యావసర సరుకులను పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో రామక్రిష్ణ మఠం సభ్యులు రామస్వామి,తహశీల్ధార్ శ్రీనివాస్ రావు,డిప్యూటీ తహశీల్ధార్ రాజేశ్వర్,ఆర్ఐ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ అమరవీరుల దినోత్సవం

### కామారెడ్డి జిల్లా అటవీ శాఖ అధికారి భోగా నిఖీత

కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 11. (ప్రజాజ్యోతి). కామారెడ్డి జిల్లా అటవీశాఖ అమరవీరుల దినోత్సవం సందర్భంగా గురువారం రోజున జిల్లా ఆటవిశాఖ కార్యాలయంలో గురువారం జిల్లా అటవీ శాఖ అధికారిణి భోగా నికిత అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. అటవీశాఖ అమరవీరుల సంరక్షణలో ప్రాణాలు అర్పించిన అటవీ అమరవీరుల త్యాగాలను గుర్తు చేశారు.సిబ్బంది ఎవరు కూడా అధైర్య పడవద్దని ఏవైనా సమస్యలు ఎదురైతే సమిష్టిగా ఎదుర్కోవాలని ఆమె సూచించారు. అనంతరం కామారెడ్డి పట్టణంలో ప్రధాన వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అటవీ డివిజన్ అధికారి రామకృష్ణ బాన్సువాడ అడవి డివిజన్ అధికారి సునీత,జిల్లా రేంజ్ అధికారులు హబీబ్,రమేష్, వాసుదేవ్, చరణ్ తేజ, హిమ చందన, రవికుమార్, సంతోష్, జె ఎఫ్ ఓ జిల్లా అధ్యక్షులు సుల్తానా జిల్లా అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దెబ్బతిన్న పొలాల పునరుద్ధరణ సర్వే

బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 11 . బిబిపేట మండలంలో అకాల వర్షాలతో దెబ్బతిన్న పొలాలను గురువారం పిడి డిఆర్డిఏ యం సురేందర్ మొన్న అకాల వర్షాలకు దెబ్బతిన్న పొలాల్లో ఇసుక తొలగించడానికి ఉపాధి హామీ పథకం కింద సర్వే నిర్వహించడం జరిగింది. లబ్ధిదారులకు వారికి ల్యాండ్ డెవలప్మెంట్ చేసి ఇవ్వబడును. ఎవరైతే జాబ్ కార్డు ఉండి సన్న కారు చిన్న కారు రైతులు ఉన్నట్టయితే వారికి ఈజీఎస్ లేబర్ ద్వారా పనులు చేస్తామని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామములో అందరు ఫీల్డ్ అసిస్టెంట్లు సర్వే నిర్వహించి అంచనాలు తయారు చేసి మంజూరుకు పంపబడును అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్, ఏపీవో తిరుపతి, వినయ్, టేక్ కేర్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రశాంత్ పాల్గొన్నారు.



## మైనార్టీ గురుకుల పాఠశాల తనిఖీ



ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 11,(ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలను గురువారం ఎల్లారెడ్డి ఆర్డీఓ పార్థసింహారెడ్డి తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థులు,సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు.విద్యార్థులను ఈ సందర్భంగా పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడగగా వారు పెడుతున్నారని సమాధానం ఇచ్చారు. పాఠశాలలోని స్టోర్ రూమ్, కిచెన్ రూమ్ ని పరిశీలించారు. విద్యార్థులు పడుకునే గదులను పరిశీలించి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం అయినందున విష జ్వరాలు ప్రబలకుండా సరైన శానిటేషన్ పాటించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. అనంతరం పాఠశాలలో వైద్య శిబిరన్ని సందర్శించారు. ప్రతి విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తెలుసుకొని మందులు పంపిణీ చేయాలనీ వైద్య సిబ్బందికి సూచించారు. ఆయన వెంట పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## విద్యార్థులకు అవగాహన

ఎల్లారెడ్డి సెప్టెంబర్- 11(ప్రజా జ్యోతి). ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు హెచ్ఐవి/ ఎయిడ్స్ పై న్యాకో హెల్త్ ఓఆర్ డబ్ల్యూ అధికారిని సరిత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ%ఔ%హెచ్.ఐ.వి వ్యాధి పట్ల యువతకు హెచ్ఐవి పట్ల అవగాహన కలిగి ఉండడం వల్ల హెచ్ఐవి కి గురికాకుండా చూసుకోవచ్చని, చికిత్స కన్నా నివారణ మంచిదని తెలిపారు. హెచ్ఐవి కేవలం అసురక్షిత లైంగిక సంబంధాలు , హెచ్ఐవి ఉన్న గర్భిణీ నుండి పుట్టబోయే బిడ్డకు, హెచ్ఐవితో కలుషితమైన సూదులు సిరంజీలు, పరీక్షింపబడని రక్తము ద్వారా మాత్రమే సంక్రమించే అవకాశం ఉందని తెలిపారు. ఇక ప్రభుత్వ ఆసుపత్రులలో హెచ్ఐవి పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని అలాగే పరీక్షలు చేయించుకున్న వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అదేవిదంగా,హెచ్ఐవి ఉంది అని నిర్ధారణ అయితే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏ ఆర్ టి కేంద్రాలు, లింక్ ఏ ఆర్ టి కేంద్రాల ద్వారా ఉచితంగా ఏ ఆర్ టి మందులు అందుబాటులో ఉన్నాయని, మందులు వాడుతూ, వైద్యుల సలహాలు పాటించినట్లయితే ఎటువంటి ఆరోగ్య పరమైన ఇబ్బందులు లేకుండా జీవితం కొనసాగించవచ్చు అని తెలియ జేశారు. హెచ్ఐవి ఉందనే కారణంతో వివక్ష చూపకూడదు అని, అది హెచ్.ఐ.వి./ ఎయిడ్స్ చట్టం %-% 2017 ప్రకారం శిక్షార్హమైన నేరమని తెలియచేశారు. హెచ్.ఐ.వి. పట్ల ఎటువంటి సందేహాలు/ అనుమానాలు ఉన్నా జాతీయ హెల్ప్ లైన్ 1097 కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని ఆమె అన్నారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నిజాం తదితరులు ఉన్నారు.

## కూలిన ఇల్లు తప్పిన ప్రమాదం



నిజాంసాగర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 11 నిజాంసాగర్ మండలంలో గురువారం ఉదయం మోస్తారు వర్షం కురిసింది. మండలంలోని నర్సింగ్ రావు పల్లి గ్రామానికి చెందిన రాజబోయిన సాయిలు ఇంటి గోడ గత కొన్ని రోజుల కిందట కురిసిన భారీ వర్షానికి ఇల్లు దెబ్బతిని గురువారం కురిసిన వర్షానికి ఒక్కసారిగా కూలిపోయింది. ఆ సమయంలో ఆ గదిలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## ఉరి వేసుకొని యువతి ఆత్మహత్య



ఎల్లారెడ్డి సెప్టెంబర్-11(ప్రజా జ్యోతి)ఎల్లారెడ్డి మండలంలోని సబ్దల్ పూర్ గ్రామానికి చెందిన బత్తుల సావిత్రి (19)అనే యువతి గురువారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై బొజ్జ మహేష్ కథనం మేరకు గ్రామానికి బత్తుల రామచందర్ కు చెందిన కూతురు బత్తుల సావిత్రి రోజులాగే ఎల్లారెడ్డి లోని కంప్యూటర్ క్లాస్కు వెళ్లి మధ్యాహ్నం తిరిగి ఇంటికి వచ్చిందన్నారు. గురువారం ఉదయం తల్లిదండ్రులు ఇద్దరు బంధువుల ఇంటికి లింగంపేట్ మండలం భవానిపేట్ గ్రామం కు వెళ్లారు. అదే సమయంలో గ్రామానికి చెందిన బత్తుల లక్ష్మయ్య ఇంటికి వచ్చి టీవీ చూస్తుండగా కరెంటు పోయి మళ్లీ రావడంతో సావిత్రి టీవీ ఆన్ చేయమని పిలిచాడు. సావిత్రిని పిలిచిన పలకరించకపోవడంతో ఇంట్లో ఫ్యాన్ కు నైలాన్ తాడుతో ఉరివేసుకొని కనిపించింది. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. సావిత్రి తండ్రి రామచందర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## మొక్కలు నాటాలి



ఎల్లారెడ్డి సెప్టెంబర్-11(ప్రజా జ్యోతి). భారతీయ జనతా పార్టీ ఎల్లారెడ్డి పట్టణ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర బీజేపీ శాఖ ఆదేశాల మేరకు ఈ నెల సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవం సందర్భంగా అదేవిధంగా ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజున స్వచ్ఛభారత్ బూత్ స్థాయిలో బీజేపీ నాయకులు మొక్కలు నాటి రక్తదాన శిబిరం కూడా ఏర్పాటు చేస్తున్నామని గురువారం ఎల్లారెడ్డి పట్టణంలో విలేకరుల సమావేశలో వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మర్రి, బాలకిషన్, పట్టణ అధ్యక్షులు అగల్ దివిటీ,రాజేష్ ప్రధాన కార్యదర్శి కుచులకంటి,శంకర్, శ్రీను, మహిళా మోర్చ అధ్యక్షురాలు సుజాత మాజీ ఎంపీపీ నక్క,గంగధర్ సీనియర్ నాయకులు ప్యాలాల రాములు, కుచులకంటి,సతీష్, మ్యతరి,సాయిలు ఉపాధ్యక్షులు వంగపల్లి కాశీనాథ్,అల్లం పండరి జనుముల,పోచయ్య కార్యదర్శులు మామిడి రమేష్, శివ,యువ నాయకులు జంగ శివ తదితరులు పాల్గొన్నారు.

## ఐదు లక్షల ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి



నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 11 (ప్రజా జ్యోతి). నిజామాబాద్ రూరల్ నియోజవర్గం డిచ్పల్లి మండలం ధర్మారం (బి ) గ్రామానికి చెందిన మేకల నిహారిక ఏ వి కాలువ లోపం (అట్రియోవెంట్రిక్యులర్ కెనాల్ డిఫెక్ట్) అనేది గుండె యొక్క కింది గదులను వేరుచేసే సెప్టం లోని లోపం వల్ల దీర్ఘ కాలంగా బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్లో ప్రవేశం చేయడం జరిగింది. విషయాన్ని ధర్మారం కాంగ్రెస్ పార్టీ నాయకులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించి వైద్యం కొరకు ఐదు లక్షల ఎల్ఓసి ని తన క్యాంప్ కార్యాలయంలో బాధితులకు అందజేశారు. అనంతరం బాధితులు మాట్లాడుతూ ఐదు లక్షల ఎల్ ఓ సి అందించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులకు సులభమైన బోధన



నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండలంలో తొర్లికొండ ఉన్నత పాఠశాలకు సైన్స్ ల్యాబ్ మెటీరియల్ వితరణ చేసిన ప్రముఖ పారిశ్రామిక వ్యక్తి ఏనుగు దయానంద రెడ్డి ప్రముఖ పారిశ్రామిక వ్యక్తి క్రీడాదాత విద్యాదాత ఏనుగు దయానంద రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ కు లక్ష రూపాయల విలువగల సైన్స్ ల్యాబ్ మెటీరియల్ వితరణ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు జక్రాన్ పల్లి మండల విద్యాధికారి మూడెడ్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏనుగు దయానంద రెడ్డి దాతృత్వ భావనతో తొర్లికొండ పాఠశాలకు సైన్స్ ల్యాబ్ మెటీరియల్ వితరణ చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఈ యొక్క సైన్స్ క్లబ్ మెటీరియల్ వలన విద్యార్థులకు బోధన సులభతరంగా అర్థమయ్యే విధంగా ఉంటుందన్నారు.విద్యార్థులకు బోధన ప్రయోగపూర్వకంగా వివరించడానికి ఈ యొక్క సైన్స్ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.అదేవిధంగా ఈ సంవత్సరం పదివేల రూపాయల పిలువగల స్పోర్ట్స్ మెటీరియల్ మరియు రెండు లక్షల రూపాయలు విలువగల కంప్యూటర్లను పాఠశాలకు అందజేశారన్నారు. ఈ సందర్భంగా ఏనుగు దయానంద రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ యొక్క మెటీరియల్ పాఠశాలకు ఇవ్వడంలో కృషి చేసినటువంటి జైడి రాజ్ కుమార్ ,చిట్టాపూర్ గణేష్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగామోహన్ కు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సాయిలు, రామకృష్ణ, గంగాధర్, డా నరసింహారావు, మర్కంటి గంగా మోహన్, పల్లె గంగాధర్ మరియు ఓఎస్ శేఖర్ లు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆధ్వర్యంలో రూరల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సొప్పరి వినోద్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది

అనునిత్యం ప్రజల కోసం పరితపిస్తూ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. రేకులపల్లి భూపతి రెడ్డి వెంట ఉంటూ వారి అడుగుజాడల్లో నడుస్తూ నియోజకవర్గంలో ఎవరికీ ఆపద వచ్చిన నేనున్నా అనే ధైర్యాన్ని అందించే నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ఆధ్వర్యంలో నిజామాబాద్ రూలర్ కాంగ్రెస్ యువజన ఉపాధ్యక్షుడు లిసొప్పరి వినోద్ ముదిరాజ్ కి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రూరల్ యువ నాయకుడు ఉమ్మాజి నరేష్ పడకల్ శ్రీధర్ పురుషోత్తం మోపాల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ మరియు యూత్ నాయకులు అరుణ్ ప్రసన్న కాంగ్రెస్ నాయకులు యువజన సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.




## నయా ఫ్రెండ్స్ తో గాజులకు భలే గిరాకీ



రామారెడ్డి సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి). మారుమూల గ్రామాలకు పాకిన నయా గల్లి ఫ్రెండ్స్ మహిళలు అందరూ కలిసి ఒక గ్రూపుగా ఏర్పడి బొట్టు పెట్టుకోవడం గాజులు పెట్టుకోవడం మైదాకు పెట్టుకోవడం స్వీట్లు తినిపించుకోవడం కొత్తరకంగా చేస్తున్నారు. దీనిని గల్లి ఫ్రెండ్స్ అని పిలుస్తున్నారు. అనంతరం ఆటపాటలతో ఉల్లాసంగా ఆడుతున్నారు. ఈ ప్రోగ్రాం అడ్లూరు ఎల్లారెడ్డి తో పాటు మండల కేంద్రంలోని పలు గ్రామాలలో జరుగుతున్న నయా ట్రెండు మహిళలు ఉత్సాహంగా ఈ యొక్క గాజుల సంస్కృతి పై మమకారం పెంచుకుంటున్నారు.







## సిపి సాయి చైతన్య.. పూజలు

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 11( ప్రజా జ్యోతి)ప్రతి దినము బిజీ బిజీగా ఉండే నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య గురువారం నిజామాబాద్ జిల్లా సిరికొండ లొంక పుణ్యక్షేత్రంలో ప్రశాంతమైన వాతావరణంలో పూజలు నిర్వహించిన సిపి పి. సాయి చైతన్య. సిరికొండ మండల కేంద్రం నుండి 9 కిలోమీటర్ల దూరంలో గల దట్టమైన అడవిలో ఉన్న శ్రీలొంక రామలింగేశ్వర స్వామి ఆలయ పుణ్య క్షేత్రాన్ని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య గురువారందర్శించుకున్నారు. పుష్కరిలో స్నానం ఆచరించి సైకత లింగానికి లింగాష్టకం చదివి వినిపించారు.అనంతరం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అలాగే ఆలయ క్షేత్రం పరిసరాలను అన్నిటిని పరిశీలించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. దట్టమైన అడవిలో రెండు కొండల మధ్యలో వెలిసిన ఆలయ క్షేత్రం చాలా ప్రసిద్ధి ఉందన్నారు. పచ్చని చెట్లు, నీటి సెలయేళ్లు ఆహ్లాదకరమైన వాతావరణం ఉందన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు సిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి సీఐ బిక్షపతి, ఆలయ పండితుడు దండాల నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు అవధూత గంగాధర్, దాసరి మారుతి, పారి పెల్లి రాజ్ కుమార్, కంచెట్టి లక్ష్మీనారాయణ, బాడాల సంతోష్ పారిపల్లి బీనీల్, అంగూరి గణేష్ గౌడ్, సైరి ప్రశాంత్ సిరికొండ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.